# కోడలు అడిగిన వేళ

-డి. కామేశ్వరి



పండుగ ముందు రోజు వస్తారనుకున్న కూతురు, అల్లుడు పండుగ నాలుగైదు రోజులుండగానే కూతురొక్కతి రావడం ఒకింత ఆనందం కంటే ఆశ్చర్యాన్నే ఎక్కువిచ్చింది. ఆశ్చర్యం అనే కంటే కాస్తంత ఆరాటాన్నిచ్చింది శేషగిరిరావుకి, ప్రభావతికి. "అదేమిటి, యివాళ వస్తారనుకోలేదు. మీ ఆయనేడి, నీ ఒక్కర్తివే వచ్చావేంటి?" గుమ్మంలో అడుగు పెట్టగానే ప్రశ్నలు కురిపించారు తల్లీ, తండ్రి. తమ్ముడు సూట్‌కేస్ అందుకొని లోపల పెట్టాడు.

'ఏం ఒక్కర్తినీ రాకూడదా నేను' నందిని ఎదురు ప్రశ్న వేసింది కోపంగా- 'అబ్బ, రాకూడదని కాదే బాబూ, యిద్దరూ కల్సి వస్తారనుకున్నాం, యింతకీ అతను పండగవేళకి వస్తానన్నాడా' తల్లి ఆరాటం.

"వస్తాడు, మహారాజులా వస్తాడు. ఎందుకు రాడు. అల్లుడుగారికి కొత్త కలరు టీ.వి. కొని వుంచండి పండుగ బహుమతిగా" వ్యంగ్యంగా అంది. శేషగిరి, ప్రభావతి తెల్లపోయారు.

"టీ.వి.నా, పండక్కి టీ.వి.కావాలన్నారా... నాల్గునెలల క్రితం లక్షా పాతిక ఖర్చుపెట్టి చేసిన పెళ్ళి ఖర్చు నించి యింకా తేరుకోనేలేదు. మళ్లీ పదివేలు ఎక్కడనించి తెచ్చి టీ.వి. కొనాలి".

'ఏమిటి టీ.వి కావాలని అతనడిగాడా?'

'అడగకపోతే, నేనంటున్నానా... మిమ్మల్ని మెంటల్‌గా ప్రిపేరు చేసి కొనిపించడానికి నాలుగు రోజులు ముందు పంపించాడు, తెల్సిందా' నందిని కోపంగా అంది. యిద్దరి మొహాలు కళ తప్పాయి. "నీవు చెప్పలేదా, మేం అంత టీ.వి. ఇచ్చేటంతటి డబ్బున్నవాళ్లం కాదని. మన దగ్గర అంత ఏం లేదని" ప్రభావతి అంది.

'చెప్పడం ఎందుకు అతనికి తెలీదా, నాన్న వుద్యోగం? మన తాహతు పెళ్లిచేసుకున్నప్పుడు తెలీదా?' చురచురా చూసింది నళిని.

"ఏదో పండక్కి పిలిచి కొత్త బట్టలు పెట్టడం, అంతాకల్సి నాలుగు రోజులు సరదాగా గడపడం అనుకుంటాం గాని, యిలా ఖరీదు బహుమతులు యివ్వడానికి మన దగ్గిరేం వుంది. యిలా అడిగితే ఎక్కడ నించి తెస్తాం?" దిగులుగా అంది ప్రభావతి.

'మీరెక్కడ నుంచి తెస్తే అతనికేం, తలే తాకట్టుపెడతారో యిల్లే తాకట్టు పెడతారో మీ సమస్య. అతనికి మీ గొడవతో ఏం సంబంధం? నందిని వరస చూస్తే అతనితో ఏదో తగవు పెట్టుకుని వచ్చిందనిపిస్తుంది. దీనికసలే నోటి దురుసుతనం జాస్తి, అతను టీ.వి. కావాలని అడిగేసరికి యిది నాలుగు దులిపి వచ్చేసినట్టుంది.

'నీవు అతనన్నప్పుడు కాస్త నెమ్మదిగా నచ్చచెప్పాల్సింది. నీవు ఆవేశపడి ఎగిరి వుంటావు. కాస్త సౌమ్యంగా మనకంత శక్తిలేదన్నది చెప్పాలిగాని...' ప్రభావతి మాట పూర్తి కాక ముందే గింజుకుని విరుచుకు పడింది నందిని.


"చెప్పానమ్మా: అన్నీ చెప్పా, ముందే నేనేం దెబ్బలాట పెట్టుకోలేదు. 'నీవే అన్నీ చెపుతావేం. మీ

చెప్తున్నా ఓసి ఏడవేయవు గాబోలు-వాళ్లతో పెద్ద అల్లుడికి పండగకి బహుమతీయడం ఏదో ఎంత అన్నట్లు మాట్లాడుతున్నావు. మా ఆడపిల్లకి మేం యివ్వలేదూ. నేను అన్నట్టు చెప్పు నీ స్వంత కవిత్వం వద్దు' అని తెగేసి చెప్పాడు."

'ఇంట్లో టీ.వి. వుంది కదమ్మా' శేషగిరి మెల్లిగా అన్నాడు.

"అది పాత మోడల్. అన్ని ఛానల్స్‌రావు నాన్నా అందుకని మార్చాలట."

"బాగుంది. ఈనాటి అబ్బాయిలకి కోరికలు మరీ పెరిగిపోతున్నాయి. ఆ కోరికలు తీర్చే సాధనంగా అత్తవారు కనిపిస్తున్నారు. ప్రతివాళ్లకి మోజులు, కోరికలు ఆకాశాన్నంటుతున్నాయి. యితనికిస్తే నళిని, బావ కూడా వస్తున్నారు వాళ్లు బాధపడరూ, వూరుకోండి, ఎక్కడనించి తెస్తారు. ప్రావిడెంట్ ఫండ్ లోనుకి జీతం కట్ అయిపోయి. కిందా మీద పడ్తున్నాం. మళ్లీ యీ పదివేలెక్కడనించి తెస్తాం. అతనొచ్చాక నేను నెమ్మదిగా నచ్చచెపుతాలెండి. పదవే, ముందెల్లి స్నానం అది చెయ్యి - దీని సంగతి ఆలోచిద్దాంలే" అంది కూతురు వాడిన మొహం చూసి.



## కామెడీ అంటే ఇదా?

*చక్కిలిగిలి పెట్టినట్టుండేదాన్ని కామెడీ అంటారు. కొండొకచో డబుల్‌మీనింగ్ అంతర్లీనంగా స్ఫురించి ఫక్కున నవ్వు తెప్పించేదాన్ని కామెడీగానే వాడుకలోకొచ్చింది. ఎల్.బి. శ్రీరాం పుణ్యమా అని పచ్చిబూతులు కామెడీ కింద చలామణి అవుతున్నాయి.*

*రాయడానిక్కూడా ఇబ్బందిగా అనిపించే మాటలు 'కామెడీ' కింద ఎలా క్రియేట్ చేస్తున్నారో ఈ సినీపండితులు వాళ్ళకే తెలియాలి.*

*శ్రీరాం రచయితైన పాపానికైనా ఈ తరహా కామెడీని ప్రక్షాళనం చెయ్యొచ్చుకదా...*

*(మరి పుడ్డు?)*

✻ ✻ ✻

పండుగ ముందురోజు వరకు మూడు రోజులు ఆలోచిస్తూనే వుంది నందిని. ఆలోచన మధ్య ఒక ఆలోచన మెరుపులా మెరిసింది. అతనా సాయంత్రం వస్తానని ఫోన్ చేశాడు. అక్కా, బావ అప్పటికే వచ్చారు. నందిని తండ్రి వంటరిగా వుండగా చూసి నెమ్మదిగా "నాన్నా మీరు ఆ టీ.వి. ఒకటి ఎలాగైనా కొనండి. ఆయన ఈ రాత్రికి వస్తున్నారు గదా". శేషగిరిరావు తెల్లపోయి చూశాడు కూతురివైపు.

అన్నీ తెలిసిన కూతురు యిలా అనడం మొగుడికి కోపం వస్తుందని భయపడ్తోందేమో పిచ్చి పిల్ల. నిస్సహాయంగా చూసి 'ఎలా కొననమ్మా, డబ్బేది?'

'నాన్నా... ఇన్‌స్టాల్‌మెంట్స్ మీద కొన్ని అమ్ముతున్నారు గదా-ఎలాగో అలాగ మొదటి యిన్‌స్టాల్‌మెంటు కట్టి టీ.వి. తీసుకోండి. మిగతా వాయిదాలు ప్రతి నెలా నేను పంపిస్తాను. నాన్నా యీ టీ.వి. కొనడం చాలా అవసరం.' ఏదో నిశ్చయం ఆమె కళ్లలో కనిపించింది.

'నీవెలా కడతావమ్మా ఇన్‌స్టాల్‌మెంట్స్' ఆశ్చర్యంగా చూశాడు శేషగిరిరావు.

'నాన్నా అదంతా నేను చూసుకుంటాను. నాకు ఓ స్కూలులో టీచరు వుద్యోగం యిస్తానన్నారు. మా సందు మొదట్లో వుంది. యింట్లో తోచడంలేదని వెళ్లి అడిగాను. వూరికి వచ్చేముందే హెడ్ మిస్ట్రెస్ కబురు పెట్టింది. ఎనిమిదివందలిస్తానంది. వెళ్లగానే 'జాయిన్ అవుతాను.'

"మీ ఆయన వూరుకుంటాఢా, నీ జీతం యిక్కడికి పంపిస్తే, ఆలోచించు, మళ్లీ అదో గొడవ అవుతుందేమో... అతనికి భయపడి యిలా నీవు, మనం కోర్కెలు తీరిస్తే మళ్లీ మళ్లీ అడగొచ్చు. బాగా ఆలోచించు. కొనడానికేం ఎవరి దగ్గరో అప్పుచేసి తెస్తా."

'లేదు నాన్నా, ఆయనకి భయపడి కోపం వస్తుందని నేను భయపడడం లేదు. ఆయనకి బుద్ధిచెప్పడానికి యీ టీ.వి కొనాలి నాన్నా' స్థిరనిశ్చయంగా అంది.

'అంటే ఏం చేస్తావు? ఎలా బుద్ధి చెబుతావు నందూ... అనవసరంగా లేనిపోని గొడవలు పడి సంసారం పాడు చేసుకోకమ్మా. ఎప్పుడూ అంత్య నిష్ఠూరంకంటే ఆది నిష్ఠూరం మేలు' కూతురి వంక సందేహంగా చూస్తూ అన్నాడు.

'నాన్నా మీరు నిశ్చింతగా వుండండి. నాకేం చెయ్యాలో, ఎలా చెయ్యాలో తెలుసు. ఎలాగో అలా టీ.వి. కొనితెండి అంతే చాలు.'

శేషగిరిరావు యిబ్బందిగా 'మీ ఆయనకి టీ.వి తెస్తే బావ ఏమన్నా అనుకుంటారేమోనమ్మా.

'నేను అక్కతో మాట్లాడి చెపుతా. అవసరం అయితే బావగారితో కూడా మాట్లాడుతా, మీరు వెళ్లండి నాన్నా...' తొందరపెట్టింది నందిని.

✻ ✻ ✻

'చూశావా, నీవనవసరంగా వాదించావు నాతో, మా వాళ్ల దగ్గిరేం డబ్బులేదు. యివ్వలేరు అని గొడవ పెట్టుకున్నావు, చూశావా ఎలా సాధించుకున్నానో' రవీంద్ర పండుగ బహుమతి పుచ్చుకుని గర్వంగా అన్నాడు.

అతని మొహంలో టీ.వి దొరికిందన్న సంతోషం, తన మాట నెగ్గిందన్న గర్వం చూసే సరికి నందినికి విలువెల్లా అసహ్యం వేసింది. మాట తూలకుండా పండుగ పూట గొడవ పెట్టుకోకుండా, అందరిముందు తేలిపోయి ఓ సీను సృష్టించడం యిష్టంలేక అతి ప్రయత్నం మీద నిగ్రహించుకుని 'అల్లుడుగారు గదా, యివ్వక ఏం చేస్తారులెండి, లేకపోతే కూతుర్ని ఏలుకోరని పాపం వాళ్ల భయం వాళ్లది' వ్యంగ్యంగా అంది.

'ఇది బాగుంది. పండగకి అల్లుడడగడం, అత్తవారివ్వడం అదో ముచ్చట. ఇవాళ కొత్తగా నేనే అడిగానా?. నీవే ముందే ఏదో ఊహించేశావు. నీకు మొగుడి మీద కంటే అమ్మ, నాన్నల మీదే ప్రేమ ఎక్కువ. పెళ్లయ్యాక ఎవరన్నా మొగుడ్ని సపోర్ట్ చేస్తారు, నిజంగా ప్రేముంటే నా మీద...' బుంగ మూతి పెట్టి అలక నటిస్తున్న అతని మూతి మీద ఒక్కటెయ్యాలన్న కసిని బలవంతాన ఆపుకుంది. భార్య మొహంలో అప్రసన్నత గుర్తించి యింకా విషయం అంతటితో ఆపి నాల్గురోజుల విరహం తర్వాత ఆరాటంతో నందినిని దగ్గిరకు లాక్కున్నాడు. అతని కౌగిలిలోంచి గింజుకొని బయట పడాలన్న ఆవేశాన్ని ఎలా అణుచుకుందో ఆమెకే తెలియదు.

✻ ✻ ✻

ఆ రోజు రవీంద్ర సంతోషంగా వున్నాడు. 'అమెరికా నుంచి అక్కయ్య వస్తుంది. ఢిల్లీనుంచి అన్నయ్య, వదిన వస్తున్నారు. ఉగాది పండుగకి మీ రిద్దరూ కూడా రండి. అంతా కలిసి సరదాగా నాలుగు రోజులు గడపొచ్చు' అని తండ్రి ఫోను చేసి చెప్పాడు.

రెండేళ్ల తరువాత వస్తున్న అక్కయ్యని, ఏడాది

తరువాత అన్నయ్యని చూడొచ్చు. అందరూ కలిసి కొన్నాళ్లు సరదాగా గడపచ్చు. తన పెళ్లి అయ్యాక మళ్లీ యింటికి వెళ్లనే లేదు యీ మూడు నాలుగు నెలల్లో అక్కయ్య అయితే నందినిని చూడనేలేదు. వెళ్లాలి తప్పక వెళ్లాలి. రవీంద్ర చాలా సంబరంగా ఆఫీసునించి అటెళ్లి టిక్కట్లు కూడా బుక్ చేసేశాడు. ఇంటికొస్తూనే సంబరంగా 'మనం ఉగాదికి మా యింటికి వెడ్తున్నాం. మా అక్కయ్య, అన్నయ్య కూడా వస్తున్నారు. వారం రోజులు శెలవు పెట్టేశాను' అన్నాడు.

నందిని మాట్లాడలేదు. మొహంలో ఏ భావం లేకుండా కాఫీ తెచ్చి యిచ్చింది. 'ఏమిటి, విన్నావా చెప్పింది'.

విన్నాను. అలాగే వెళ్ళొచ్చు దానికేం?, కాని...

'ఏమిటి మొహం అలా పెట్టావు. మా యింటికి రావడానికి నీకిష్టం లేనట్టుంది' అనుమానంగా చూశాడు.

"పెళ్ళిచేసుకున్నాక అత్తారింటికి వెళ్లక తప్పుతుందా? కాని, అది కాదు నేననేది మరి కొత్త కోడలికి మీ వాళ్లేం యిస్తారుట చెప్పారా? ఏమండీ, నాకు ఓ రవ్వల వుంగరం చేయించమని మీ వాళ్లకి చెప్పండి. తెల్లడైమండ్ మధ్యన యిటు అటు కెంపులతో ఓ వుంగరం చూశా. అప్పటినించి అదెలాగైనా చేయించుకోవాలని ముచ్చటగా వుంది. అది చేయించి పెట్టమని చెప్పండి మీ వాళ్లకి" గోముగా అంది.

రవీంద తెల్లపోయి చూశాడు. 'నీకు ఉంగరం మా వాళ్లెందుకు కొంటారు, మధ్యన వాళ్లు ఎందుకు యిస్తారు? పెట్టే నగలు ఏవో పెళ్లిలో పెడతారంతే.'

' ఏం, పండగకి కొత్త కోడలు వస్తుంటే ఏదో బహుమతి యివ్వద్దా?' 'ఆ.. ఏదో వాళ్లిష్టం వచ్చింది యిచ్చేస్తారేమో. నాకేమో ఉంగరం మీద మనసుంది. అందుకే ముందుగా మీకు చెబుతున్నాను. మీరు వాళ్లకి ఫోను చేసి చెప్పండి అలాంటి ఉంగరం చేయించమని'.

రవీంద్ర యింకా తెల్లపోతూ "కోడలికి ఎవరూ బహుమతులివ్వరు. యింటికెడితే వాళ్లకి తోచింది యివ్వచ్చు, లేకపోవచ్చు. పెట్టినా ఓ కొత్తచీర యిస్తారేమోగాని యిలా రవ్వల ఉంగరం చేయించరు. పండగలకి అల్లుళ్లకి, కూతుళ్లకి పెడతారుగాని కోడలికెవరూ యివ్వరు" మొహం ఎర్ర పరుచుకుని అన్నాడు.

' ఏం పాపం, కానుకలు పుచ్చుకోడానికి అల్లుడి కేనా ఏమిటి హక్కు? మీరు మా యింటికి కొత్త అల్లుడైనట్టు, నేనా యింటికి కొత్తకోడలిని. నాకు ఏదన్నా బహుమతి తీసుకోవాలని వుండదా?'

రవీంద్రకి ఏదో అర్థమైనట్లనిపించి 'అంటే ఓహో... అదా నీ ఉద్దేశం, మీ వాళ్లని ఎందుకి టీ.వి. అడిగానని నా మీద దెబ్బ కొట్టాలనుకుంటున్నావా! అసలు చూస్తున్నాను అప్పటినించి నీ ఏడుపు. అల్లుడికివ్వడం ఆచారంగాని, కోడలికిచ్చే ఆచారం ఎక్కడా లేదని తెలుసుకో. చాలా తెలివిగా మాట్లాడుతున్నాని అనుకోకు.'

"ఆచారాలకేముంది మన యిష్టప్రకారం మార్చుకోవచ్చు. యిదివరకంటే ఆడపిల్లలకి ఆస్తు లిచ్చేవారు కాదు కనుక ఏదో పుట్టింటి కొచ్చినపుడు, పండుగల పేరుతో అచ్చట్లు ముచ్చట్లు చేసేవారు. కొడుకులు కోడళ్లు అంతా అక్కడే కలిసి వుండేవారు. ఆస్తులు పంచుకునేది కొడుకులు కనక బయటనించి వచ్చే కూతుళ్లకి, అల్లుళ్లకి కానుకలిచ్చి మర్యాదలు జరిపించేవారు. యిప్పుడు కొడుకులు, కోడళ్లు కూడా కూతుర్లు, అల్లుళ్ల మాదిరే అపుడపుడూ వచ్చిపోయేవారే. కూతుళ్లకి ఆస్తులు యిస్తున్నారు కనక పెట్టుపోతల విషయంలో కోడలికి, కూతురికి ఎందుకు తేడాలు చూపాలి? పండగలకి అల్లుడికి కూతురికిచ్చినట్టే కొడుకు కోడలికి యివ్వాలంటాను" నందిని వాదించింది.

'చాలా గొప్ప లాపాయింటు తీశావు, తెలివైనదానివిలే. అట్టే పిచ్చిమాటలు మాట్లాడకు, వాళ్లంతట వాళ్లిస్తే ఏదో తీసుకోడం వేరు, యిలా కోడలికి ఫలానాది కావాలని అడగడం ఎక్కడా లేదు. ఎవరన్నావింటే నవ్విపోతారు' కటువుగా అన్నాడు రవీంద్ర.

'నవ్వనీండి, ఐడోంట్‌కేర్ - మీ అల్లుళ్ళు, అత్తవారిని డిమాండ్ చేయడం సబబు అయితే మా కోడళ్లూ అత్తవారినించి బహుమతులు ఆశిస్తే తప్పేలా అవుతుంది?'

రవీంద్రకి కోపం తన్నుకొచ్చింది. ఏం చెయ్యాలో, ఏం అనాలో అర్థంకాక పళ్లు కొరికాడు. 'ఇంతకీ నీ ఉద్దేశం ఏమిటి? మా యింటికి రావంటావా?' పళ్లబిగించి అడిగాడు.

'రమ్మన్నా - నాకు ఓ ఉంగరం కావాలని చెప్తున్నాను' అంతే నిర్లక్ష్యంగా అంది.

'అడగడానికి నీకు సిగ్గులేదేమో. చెప్పడానికి నాకు సిగ్గు. యిలా అంటే నా మొహాన ఉమ్మేస్తారు. నా భార్య యిలా అందంటే నాకే చిన్నతనం.'

'అంత చిన్నతనం అయితే వద్దులెండి. మీరెళ్ళిరండి మీ యింటికి.'

'అంటే బహుమతి యిస్తేగాని రావా అత్తవారింటికి, తమరు వచ్చినపుడల్లా ఏదో యివ్వాలా మావాళ్లు?'

'అన్నమానం కాకపోయినా పండుగలప్పుడు అల్లుళ్లతో సమంగా కోడళ్లకీ యివ్వాలంటాను.' రవీంద్ర ఆవేశంగా లేచిపోయాడు.

'రాకు... నీవసలు మా యింటికి రావక్కరలేదు' అని వెళ్లిపోయాడు కోపంగా. నందిని నవ్వుకుంది.

అన్నాడేగాని మీ ఆవిడ రాలేదేం అంటే ఏం చెప్పాలి. పెళ్లయ్యాక అసలు మళ్లీ వెళ్లలేదు. యిప్పుడు అక్క, అన్న వస్తున్నా తనెళ్లి భార్య రాలేదంటే ఏం చెప్పాలి కారణం? అసలు కారణం చెపితే తననే తిడతారు. ఆలోచించి ఆలోచించి ఫోను చేసి తనొక్కడే వస్తున్నట్లు నందినికి కాస్త ఆరోగ్యం సరిగాలేనటులు చెప్పాడు. 'యింకా నాలుగు రోజులుందిగా, అప్పటికి జ్వరం తగ్గుతుందిలే. మామూలు జ్వరమేగా, అక్కయ్య నీ పెళ్లికి కూడ రాలేదు. నందినిని చూడాలని మరీ మరీ అనుకుంటుంది. తప్పకుండా యిద్దరూ రండి' అన్నాడు తండ్రి.



## ఎంతొస్తుంది?

*'కంచుకవచం' సినిమాకి అసిస్టెంట్ డైరెక్టరుగా పనిచేసిన కుర్రాడు తమాషాగా రైటర్‌గా...సినీ రైటర్‌గా మారాడు. (అంతకుముందు నాటకాలు రాశాడనుకోండి!) అంతే తమాషాగా నటుడైపోయాడు. వచ్చింది దర్శకత్వపు శాఖలోకి, మారింది రచయితగా... ఈరోజు వెలుగుతోంది నటుడిగా. అదే సినీమా(య). కేరక్టర్ ఆర్టిస్ట్‌గా పేరు తెచ్చుకున్న భరణి మంచి కేరక్టర్స్‌ని క్రియేట్ చేయడంలో శ్రద్ధ చూపించి వైవిధ్యానికి ప్రాణం పోస్తే ఎంత బావుంటుంది?*

*(కానీ ఎంతొస్తుందీ? అనుమానమే!)*

**(70 వ పేజీ చూడండి)**

## కోడలు అలిగిన వేళ

### (19వ పేజీ తరువాయి)

యింకేం చెయ్యాలి. యీ మొండిది పంతం మానేటట్టులేదు. పరువు నిలవాలంటే యిప్పుడు సరేననేసి తీసికెళ్లాలి. లేకపోతే అక్కడ అందరితో సర్ది చెప్పలేక చావాలి అనుకున్నాడు. ప్రయాణం అవ్వాల్సిన "రోజు బయలుదేరు, నీ పంతం నెగ్గించుకున్నావులే. అమ్మతో చెప్పాను. నీ కోడలికి డైమండ్ రింగ్ యిస్తే కాని రాదుటమ్మా అని హాస్యంగా అన్నాను. అమ్మ పాపం దానికేంరా ఉంగరానికేగా ఏం భాగ్యం అంది. నీ కోరిక తీరుతుందిగా యింక బయలుదేరు" అని అబద్ధం చెప్పేశాడు.

* * *

పండుగ వచ్చింది. రెండు మూడేళ్ల తరువాత వచ్చిన కూతురుకి, అల్లుడుకి కానుకలు ముట్టాయి. అల్లుడికి డైమండు రింగు, కూతురికి ఒక జత బంగారుగాజులు, మనవరాలికి జూకాలు, పట్టుచీర, పట్టు పరికిణి, అల్లుడికి సూటు అందించారు. కోడళ్లిద్దరికీ చీరలు పెట్టారు. చీర పుచ్చుకుని నందిని రవీంద్ర కేసి ఉంగరం ఏది. యివ్వలేదే అన్నట్టు చూసింది. రవీంద్ర చూపులు తప్పించాడు. నందిని చివాలున లేచి గదిలోకి వెళ్లిపోయింది.

భార్య ఎక్కడ ఏం అనేస్తుందోనని భయంతో నచ్చచెప్పడానికి గదిలోకి వెళ్లాడు. నందిని మూతి ముడుచుకుని 'ఉంగరం గురించి మీరు చెప్పలేదా. మీ వాళ్ళివ్వలేదా?' సూటిగా అడిగింది.

అడిగిన తీరుకి ఒళ్లు మండినా గట్టిగా అంటే బయటికి వినిపిస్తుందన్న భయంతో 'బాగుండదని, మా వాళ్లేం అనుకుంటారోనని, నీ గురించి చెడ్డగా అనుకుంటారని నేనే చెప్పలేదు. ఉంగరానికేం నీ పుట్టినరోజుకి నేను కొంటానులే' అన్నాడు బుజ్జగించే ధోరణిలో.

' మీరు చేయించాలంటే మిమ్మల్నే అడిగేదాన్ని. వాళ్ళతో చెప్పానని అబద్ధం ఎందుకు చెప్పాలి? యీ చీర తీసికెళ్లి వాళ్లకిచ్చేయండి. ఈ పాటి బోడి చీర నేను కొనుక్కోగలను.' చీర విసిరి కొట్టింది.

రవీంద్ర కోపం నషాళానికి అంటినా అందరి ముందు సంగతి తెలిస్తే తనే లోకువయిపోతానని, భార్యని ఆమాత్రం కంట్రోల్లో పెట్టుకోలేవా అంటారని కోపం నిగ్రహించుకున్నాడు. కాస్త బెదిరిస్తున్న ధోరణిలో 'నందినీ ప్లీజ్ యిప్పుడు ఏం గొడవ చేయకు. చెప్తున్నాను ఏదన్నా అన్నావో చూడు.'

'వాళ్ళతో చెప్పానని మీ రెందుకు అబద్ధం చెప్పాలి? మీరు చెప్పలేకపోతే నేనే అడిగేదాన్ని. ఎప్పుడో పెళ్లయిన కూతురికి అన్నీ ఇచ్చారు. కొత్త కోడలికి ముష్టి చీర పడేస్తారా?'

"ప్లీజ్ ఫర్ గాడ్ సేక్' అరవకు. నా పరువు తీయకు' నమస్కారం పెట్టాడు. నందిని మింగేసేట్టు చూసింది. రవీంద్ర ఆ చూపు తప్పించుకుని గదిలోంచి వెళ్లిపోయాడు.

ఆ మధ్యాహ్న భోజనానికి నందిని వెళ్లలేదు. గదిలోనే కూర్చుంది. రవీంద్ర, తోడికోడలు పిల్చి వెళ్లారు. ఆకలి లేదు రానని తెగేసి చెప్పింది. రవీంద్ర మొహం మాడిపోయింది.

'ఏమిటి ఏమయింది? పండుగపూట ఆకలి లేదని భోజనం మానేయడం ఏమిటి ? ఏం జరిగింది?' గంభీరంగా అడిగాడు రవీంద్ర తండ్రి.


నిస్సహాయంగా చూశాడు రవీంద్ర. 'రవీ, మీ ఆవిడ్ని ఏమన్నా అన్నావా?' తల్లి ఆరాతీసింది. తల అడ్డంగా తిప్పాడు.

'వుండమ్మా, నే వెళ్లి పిల్చుకువస్తాను' ఆడపడుచు గదిలోకి వెళ్లింది.


### సరికొత్త నిర్ణయం!

*'అజాత శత్రువే అలిగిననాడు' అన్నట్టుంది గోవిందా అలక. బాలీవుడ్‌లో ఎవరు ఎవరితో పేచీ పడినా సర్దిచెప్పే పెద్దమనసున్న గోవిందా ఈ మధ్యకాలంలో అనవసరంగా కాంట్రావర్సీల్లో పడ్డాడు. 'క్యోం కి మై ఝూట్ నహీ బోల్తా' చిత్రం ప్రెస్‌మీట్‌కి కావాలనే గైర్‌హాజరయ్యాడు. అందుక్కారణాలు చెబుతూ "ఇకముందు అనవసరంగా నలుగురి నోళ్ళలోనూ పడదలచుకోలేదు." అన్నాడు.*

*(మరి కావాలని పదిమంది దృష్టిలో పడినపుడి మాటో!)*



## 'బిగ్ బుల్' హర్షద్ మెహతా మృతి




స్టాక్ మార్కెట్‌లో సంచలనం సృష్టించిన 'బిగ్ బుల్' హర్షద్ మెహతా 2001 డిసెంబర్ 31వ తేదీన గుండె పోటుతో మృతి చెందారు. 1992లో ఏ దినపత్రికల్లో చూసినా ఆయన పేరు మారు మ్రోగిపోతుండేది. న్యూ ఇండియా ఎష్యూరెన్స్ కంపెనీలో వుద్యోగిగా మొదలైన హర్షద్ మెహతా జీవితం, స్టాక్ మార్కెట్‌లో ప్రవేశించడం, అనూహ్యంగా మారిపోయింది. అతను ఎంతోమంది కన్నీళ్లకు కారణమయ్యాడు. స్టాక్ మార్కెట్‌ను ఏకచ్ఛత్రాధిపత్యంతో ఏలాడు. కానీ అది ఎంతో కాలం కొనసాగలేదు. ఆయన చేసిన కుంభకోణాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి రావడం ఆరంభించాయి. దీనితో హర్షద్ మెహతా పతనం ప్రారంభం అయ్యింది. ఆయన మీద మోపిన కేసులు అన్నీ ఇన్నీ కావు. వాటిలో 28 కేసులు ఇంకా పెండింగ్‌లోనే వున్నాయి. 1991లో హర్షద్ మెహతా స్టాక్ మార్కెట్‌కు ఒక ప్రత్యేక ఆకర్షణగా మారాడు. ఎందరో అతన్ని నమ్మి గుడ్డిగా తమ ధనాన్ని షేర్‌లు కొనడంలో వెచ్చించారు. ఎన్నో వేలమంది స్టాక్ మార్కెట్ పతనంతో అధఃపాతాళానికి చేరుకున్నారు.

ఆ సమయంలో ప్రతి ఒక్కరూ తాము కూడా హర్షద్ మెహతాలాగా మారాలని, కోట్లకొద్దీ డబ్బు, సంపాదించాలని వువ్విళ్ళూరేవారు. ఆ ఆశతోనే కొందరు స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి లక్షాధికారులు, కోటీశ్వరులు అయ్యారు. 1992 ఏప్రిల్ లో స్టాక్ మార్కెట్‌లో జరిగిన కుంభకోణాలు బయటపడటంతో హర్షద్‌మెహతా క్రమంగా తన వైభవాన్ని కోల్పోయాడు.

1993లో తాను అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావుకు కోటిరూపాయలు ఇచ్చాననే ఆరోపణతో మరో సంచలనం సృష్టించాడు. ఇన్ని అనర్థాలకు మూలకారకుడైన హర్షద్ మెహతా మానసిక ఒత్తిడికిలోనై గుండెపోటుతో 47వ ఏట ముంబయిలో మరణించాడు. ఆయనకు భార్యా, ఇద్దరు కుమారులు వున్నారు.

*(ఒ.వి)*



ఓ పావుగంటయినా యిద్దరూ గదిలోంచి పూడి పడకపోవడంతో అన్నం వడ్డించి అన్నీ చల్లారి పోతున్నాయంటూ తోడికోడలు మళ్లీ పిలవడానికి వెళ్లింది.

సునీత నవ్వుతూ గదిలోంచి వచ్చి 'మీ కోడలు అలక పాన్పు వేసిందమ్మా. అల్లుళ్లేనా ఏమిటి అలకపాన్పు ఎక్కేది. మోడర్న్ రోజులు కదా, మీ కొత్తకోడలు అలక పాన్పు ఎక్కింది. డైమండ్ రింగు కావాలిట. అదిస్తే వచ్చి భోజనం చేస్తుందిట. అందరూ తెల్లపోయారు.

రవీంద్ర మొహంలో నెత్తురు చుక్కలేదు. 'డైమండ్ రింగ్ ఏమిటి, అలకపాన్పేమిటి?' అత్తగారు నివ్వెరపోతూ అంది.

'పండగలకి కొత్త అల్లుడికి బహుమతులు యిస్తారు. నేను కొత్త కోడలిని. మా వాళ్లు కొత్త అల్లుడికి టీ.వి. యిచ్చారు. నాకు ఉంగరం కావాలన్నాను తప్పా. అల్లుళ్లకేనా అడిగే హక్కు. కోడలికి వుండకూడదా అంటుందమ్మా నీ కోడలు. డైమండ్ రింగ్ చేయించివ్వాలి నువ్వు.'

రవీంద్ర నోరు పెగుల్చుకుని 'మా ఆవిడకి వాళ్ల వాళ్లని పండుగకి టీ.వి. కావాలని అడిగానని కోపం, నా మీద కోపం యిలా తీర్చుకుంది' తల వంచుకు జరిగింది చెప్పాడు.

'రవీ, నీవు కూడా చదువుకుని, మంచి వుద్యోగంలో వుండీ యింకా యిలా అత్తవారు యిదివ్వాలి, అదివ్వాలి అనుకోడం ఏమిటి? పోనీ వాళ్లు డబ్బుతో పులిసిపోయినవారైతే అడిగినా ఫరవాలేదు. వాళ్లున్న పరిస్థితిలో అలా పదివేలు పెట్టి ఎక్కడ కొనివ్వగలరు?' అక్కగారు రవీంద్రని మెత్తగా చివాట్లు పెట్టసాగింది.

## ఫినిష్!

*హ్రాషితాభట్ చాలా తెలివైన అమ్మాయి "నేను ఇండస్ట్రీలో 'రాణి'స్థానానే అనుకుంటున్నాను. మా వాళ్ళంతా అక్కడ ముళ్ళుంటాయి. వెయ్యి కళ్ళుంటాయి జాగ్రత్తగా వుండు అంటూ హెచ్చరిస్తుంటారు. ఎవరుంటే నాకేం?*

*నా వొంటిమీద స్పృహజ్ఞానం లేకపోతేనేగదా! ఎటువంటి పరిస్థితిలోనూ నన్నునేను మరిచిపోను... మరిచిపోతే...బతకను...ఫినిష్" అంటోంది హ్రాషితా నవ్వేస్తూ.*

"అంతే కాదు వదినా యిటు భర్త కోరికలు, అటు తల్లితండ్రుల అశక్తత మధ్య ఓ ఆడపిల్ల ఎంత నలిగి పోతుందో యీ మగాళ్లకేం తెలుస్తుంది. నేనిలా అలిగి ఓ పూట భోజనానికి రాకపోతే అందరికి తెల్సిపోయి ఆయన ఎంత అవమానపడ్డారు. నేను అలా అడిగిందగ్గిరనించి ఆయన మీతో చెప్పలేక నన్ను వారించలేక ఎంత నలిగిపోయారు? ఆయనకి యీ విషయం ఎంత యిబ్బందిగా వుంటుందో అర్థం కావాలని యిదంతా చేశాను. ఈ రోజుల్లో యింకా అత్తవారిని యిది కావాలి, అది కావాలని పీడించడం ఏమిటి ? వుంటే వాళ్లే సంతోషంగా యిస్తారు. అంతేకాని తల తాకట్టు పెట్టైనా అల్లుడికివ్వాలన్న ఆచారాలు యీ రోజుల్లోనూ పాటించాలంటే ఎంత కష్టం? అది ఆయనకి చెప్పినా అర్థం చేసుకోలేదు. అందుకే ఇదంతా చెయ్యాల్సివచ్చింది. క్షమించండి మీ అందరి పండుగ మూడ్ పాడు చేసినందుకు"నందిని తలదించుకుని అంది.

సునీత, వెంకట్ చప్పట్లు కొట్టి'వెల్‌సెడ్' అంటూ మెచ్చుకున్నారు.

'మా బాగా బుద్ది చెప్పావమ్మా చెల్లెలా మా బావ మరిదికి. అమ్మ బాబోయ్ నాకే ఉంగరం వద్దండీ మామగారూ, మా చెల్లాయ్ మాటలు [illegible] సిగ్గేస్తుంది [illegible]. అన్నాడు వెంకట్ నవ్వుతూ అటే బావమరిది భుజం చరిచాడు. రవీంద్ర కూడా స్పోర్టివ్‌గా తీసుకుని రెండు చెవులు పట్టుకుని 'బుద్ధి వచ్చింది బాబోయ్. మీ వాళ్ల టీవి వాళ్లకిచ్చేస్తాను' అన్నాడు నవ్వి.

'టీ.వి వాపసు యివ్వక్కర్లేదు. నెలనెలా ఇన్‌స్టాల్ మెంట్ కట్టుకోండి. అదే మీకు శిక్ష' నందినీ నవ్వింది.

ఈలోగా అత్తగారు లోపలికెళ్ళి ఓ పదివేలు తెచ్చి కోడలు చేతిలో పెట్టి 'కొత్తకోడలికి అలకపాన్పు బహుమతి, నీకు నచ్చిన ఉంగరం నీవే కొనుక్కో' అంది.

నందిని గాభరాగా 'నిజంగా ఉంగరం కోసం యిదంతా చేశాననుకుంటున్నారా. ఛా...ఛా... యీ డబ్బిచ్చి నన్ను అవమానించకండి, ప్లీజ్.'

'లేదమ్మా, మొదటిసారి మా యింటికి వచ్చావు. పండుగనాడు యిచ్చింది వద్దనకు. నీవన్నమాటా నిజమే. అల్లుడెంతో, కోడలూ అంతే అనుకోవాలి యీ రోజుల్లో' అందావిడ.

'దయచేసి నన్నిలా యిబ్బంది పెట్టకండి యిప్పుడీ డబ్బునేను పుచ్చుకుంటే మా వాళ్లదగ్గిర టీ.వి. పుచ్చుకున్న ఆయనకి నాకు ఏం తేడా వుండదు' నందిని చాలా బాధ పడ్తూ అంది.

'తనకక్కర్లేకపోతే నాకివ్వమ్మా' రవీంద్ర హాస్యంగా అన్నాడు.

'అదిగో యిలా యీ బుద్దే తేరగా వచ్చేసరికి ఆశపడడం... అదే వద్దన్నది. మీరే చూశారుగా యీ యన బుద్ధి' నందిని నవ్వి అంది. అందరూ నవ్వారు.

❃

## డబ్బు నాన్సెన్స్!

*"డబ్బు సంపాదించాలంటే సవాలక్ష మార్గాలున్నాయి. కేవలం సినిమాల్లో నటించే సంపాదించఖ్ఖర్లేదు. అసలు సినిమాలు లేకపోతే బ్రతుకే లేదన్నట్లు మాట్లాడతారేంటి?*

*సినిమాకీ డబ్బుకీ, డబ్బుకీ స్నేహానికీ ముడిపెడతారెందుకో అర్థంకాదు. నా దృష్టిలో అన్నింటికంటే చంచలమైంది డబ్బు" అంటూ స్టేట్‌మెంట్ పారేసింది రాణి(ముఖర్జీ)గారు.*

*(నిజమే! అంతకంటే చంచలమైంది మనసు. దీని గురించేమంటుందో...)*

